క్లుప్తంగా

క్రీడాకారులకు సామగ్రి పంపిణీ



వరంగల్ స్పోర్ట్స్: హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహిస్తున్న వేసవి క్రీడాశిక్షణ శిబిరాలను ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు మహ్మద్ అజీజ్ ఖాన్ సోమవారం సందర్శించారు. జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో మే 31వ తేదీ వరకు కొనసాగనున్న శిబిరాల్లో శిక్షణ పొందుతున్న విద్యార్థులతో ఆయన ముచ్చటించారు. అనంతరం డీవైఎస్‌ఓ గుగులోత్ అశోక్‌కుమార్‌తో కలిసి క్రీడాకారులకు క్రీడాసామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో డీఎస్‌ఏ కోచ్‌లు శ్రీమన్నారాయణ, ప్రశాంత్, నరేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

సురేష్‌కు డాక్టరేట్



కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలోని హిస్టరీ విభాగం పరిశోధకుడు బండారి సురేష్‌కు యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. హిస్టారికల్ మాన్యుమెంట్స్ ఆఫ్ కుతుబ్‌షాహి పీరియడ్ ఇన్ హైదరాబాద్ సిటీ 1518 – 1687 ఏ స్టడీ అనే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ మల్లారెడ్డి తెలిపారు. హిస్టరీ విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ దయాకర్‌రావు పర్యవేక్షణలో బండారి సురేష్ తన పీహెచ్‌డీ పూర్తిచేశారు.

లక్ష్మీపురంలో అధికారుల సర్వే

కరీమాబాద్: గ్రేటర్ వరంగల్ పరిధిలోని 43వ డివిజన్ లక్ష్మీపురంలో పీఆర్ ఏఈ వేణుగోపాల్ ఆధ్వర్యంలో గ్రామంలో నిర్మించనున్న సీసీరోడ్లు, డ్రెయినేజీలు, శ్మశానవాటికల నిర్మాణంపై సోమవారం సర్వే నిర్వహించారు. నిర్మాణాలకు అవసరమయ్యే బడ్జెట్‌ను రూపొందించేందుకు ఈ సర్వే చేపట్టినట్లు అధికారులు తెలిపారు. సర్వేలో కార్పొరేటర్ ఈదురు అరుణ, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షురాలు కర్లకంటి అర్చన, సొసైటీ డైరెక్టర్ షణ్ముఖరెడ్డి, కిరణ్, జాఫర్, రవికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం కార్యవర్గం ఎన్నిక

మడికొండ: పద్మశాలీ కులస్తులు అన్ని రంగాల్లో ఎదగాలని పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు నామని కుమారస్వామి అన్నారు. పద్మశాలి సంఘం భవనంలో సేవా సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా నామని కుమారస్వామి, కార్యదర్శిగా తాటిపాముల సత్యనారాయణ, కోశాధికారిగా కన్నె మల్లేశం, ఉపాధ్యక్షుడిగా పొట్లబత్తిని సారంగపాణి, సహాయ కార్యదర్శిగా చిదురాల వెంకటేశ్వర్లు ఎన్నికైనట్లు సంఘం కార్యదర్శి మల్లేశం, ఎన్నిక కమిటీ అధికారి కోమాకుల సమ్మయ్య తెలిపారు. కార్యక్రమంలో నామని రాంమోహన్‌రావు, కేటిక సదానందం, వంగ రమేష్, నల్ల ప్రభాకర్, పొట్లబత్తిని లక్ష్మణ్, నల్ల రాజేందర్, పోతరాజు ప్రకాష్, చిలువేరు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

చదువులో రాణించాలి



అభినందిస్తున్న శ్రీనివాస్, రాంచందర్

హన్మకొండ: విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని తెలంగాణ వికాస సమితి హనుమకొండ జిల్లా కన్వీనర్ నిమ్మల శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ వికాస సమితి ఆధ్వర్యంలో హనుమకొండ నక్కలగుట్టలోని కాకతీయ మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని డిగ్రీ విద్యార్థులకు 'భారత రాజ్యాంగం – విలువలు – విశిష్టత' అనే అంశంపై సోమవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సంస్కృతి, సంప్రదాయాలు, విలువలను కాపాడాల్సిన బాధ్యత యువతపై ఉందని గుర్తుచేశారు. అనంతరం విజేతలకు జ్ఞాపికలు, ప్రశంస పత్రాలు అందించి అభినందించారు. కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం మట్టెవాడ మాధవ్, గుండా హరినారాయణ, దయాకర్, రవీందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ రాంచందర్, అధ్యాపకులు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

టెక్నాలజీపై అవగాహన అవసరం

హన్మకొండ అర్బన్: టెక్నాలజీపై అధ్యాపకులు అవగాహన పెంచుకోవాలని పింగిళి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చంద్రమౌళి సూచించారు. పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాలలో గ్రంథాలయ విభాగం, ఐక్య ఏసీ ఆధ్వర్యంలో కళాశాల సిబ్బందికి డిపార్ట్‌మెంట్ వెబ్‌సైట్ డెవలప్‌మెంట్ అనే అంశంపై సోమవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో గ్రంథాలయ కన్వీనర్ జగదీష్, అకాడమిక్ కోఆర్డినేటర్ పార్వతి, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై..

హన్మకొండ అర్బన్: అగ్ని ప్రమాదాల నివారణపై బాలసముద్రంలోని చక్రవర్తి హాస్పిటల్‌లో సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమకొండ ఫైర్ ఆఫీసర్ ఎ.నాగరాజు పాల్గొని హాస్పిటల్‌లో అగ్నిప్రమాదం సంభవిస్తే ఎలా ఎదుర్కోవాలో డెమో చేసి చూపించారు.

సమస్యలు పరిష్కరించాలని వినతులు



సీపీ రంగనాథ్‌కు స్థలం గురించి వివరిస్తున్న టీఎన్జీవోస్ నేతలు



న్యూశాయంపేట: కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు వినతిపత్రం అందిస్తున్న ప్రతినిధులు



కరీమాబాద్: కలెక్టర్ ప్రావీణ్యకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు



వినతిపత్రం అందజేస్తున్న ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు

వరంగల్ క్రైం: తమ సమస్యలు పరిష్కరించాలని ప్రజలు అధికారులకు విన్నవించారు. ఈమేరకు సోమవారం జరిగిన గ్రీవెన్స్‌లో హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు సిక్తా పట్నాయక్, ప్రావీణ్య, సీపీ ఏవీ.రంగనాథ్‌కు వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు. కడిపికొండలో ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వం కేటాయించిన స్థలాన్ని భూకబ్జాదారుల నుంచి కాపాడాలని టీఎన్జీవోస్ నేతలు కోరారు. ఈమేరకు వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ.రంగనాథ్‌ను సోమవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు ఇంటి నిర్మాణం కోసం కడిపికొండలో సర్కారు కేటాయించిన 32ఎకరాల స్థలంలో కొంత మంది భూకబ్జాదారులు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈక్రమంలో ప్రభుత్వ స్థలం అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసుకునే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షుడు పుల్లూరి వేణుగోపాల్, జిల్లా కోశాధికారి పనిగెల రాజేష్, కేంద్ర సంఘం నాయకులు శనిగరం శ్యామ్‌సుందర్, భూక్య రాంనాయక్, మొయిస్, కత్తి రమేష్, లక్ష్మీప్రసాద్, సలీం, రాజేష్‌ఖన్నా, అశోక్, శ్రీనివాస్, రాంప్రసాద్, రమేష్, భరత్, ప్రణయ్, రాజు ఉన్నారు.

గురుకులాలకు స్థలాలు కేటాయించాలి

న్యూశాయంపేట: హనుమకొండ జిల్లావ్యాప్తంగా ఉన్న నాలుగు మైనార్టీ గురుకులాలకు ప్రభుత్వ స్థలాలు కేటాయించి పక్కా భవనాలు కట్టించాలని మైనార్టీ రైట్స్ ప్రొటెక్షన్ ఫ్రంట్, టీఎస్ – మైనార్టీ ఎంప్లాయీస్ సర్వీస్ అసోసియేషన్ (మెసా) నాయకులు కోరారు. ఈమేరకు గ్రీవెన్స్‌సెల్‌లో కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు సోమవారం వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో ఎంఆర్‌పీఎఫ్ అధ్యక్షులు డాక్టర్ రాజ్‌మహ్మద్, గౌరవ అధ్యక్షుడు సయ్యద్ అక్బర్, టీఎస్ – మెసా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోఫిక్ – ఉర్ – రహమాన్, నాయకులు మహ్మద్ అజీజ్, నన్నేసాబ్, హుస్సేన్, మదార్‌సాబ్, మంజూర్ అలీ, మైనార్టీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహ్మద్ తాజొద్దీన్ పాల్గొన్నారు.

గుడిసెవాసులకు పట్టాలివ్వాలి

కరీమాబాద్: నర్సంపేట పట్టణంలోని వరంగల్ రోడ్డు అంబేద్కర్ నగర్‌లోని సర్వే నంబర్ 813లో గల ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకుని జీవిస్తున్న నిరుపేదలకు పట్టాలివ్వాలని మహాజన సోషలిస్టు నాయకులు కోరారు. ఈమేరకు వరంగల్ కలెక్టర్ ప్రావీణ్యకు కలెక్టరేట్‌లో సోమవారం వినతిపత్రం అందజేశారు. కాలనీలో కనీస సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో దళిత రత్న కల్లెపల్లి ప్రణయ్‌దీప్, అందె రవి, విజయ్, జలగం రమేష్, యాకుబ్, అజయ్ పాల్గొన్నారు.

తడిసిన ధాన్యం, మొక్కజొన్నలను ప్రభుత్వం కొనుగోలు చేయాలి

కరీమాబాద్: అకాల వర్షం కారణంగా తడిసిన వరిధాన్యం, మొక్కజొన్నలను ప్రభుత్వమే మద్దతు ధరతో కొనుగోలు చేయాలని లంబాడీ హక్కుల పోరాట సమితి నాయకులు కోరారు. ఈమేరకు వరంగల్ కలెక్టర్ ప్రావీణ్యకు సోమవారం వినతిపత్రం అందజేశారు. వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అజ్మీర వెంకట్, మాలోతు వెంకన్న, రవినాయక్, సురేష్‌నాయక్, కృష్ణమూర్తి, మహేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

గుడిసెవాసులకు బీఆర్‌ఎస్ భరోసా



ఇళ్ల పట్టాలు అందజేస్తున్న చీఫ్‌విప్

కాజీపేట అర్బన్: నిరుపేద గుడిసెవాసులకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం భరోసాగా, బాసటగా నిలుస్తోందని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ తెలిపారు. గ్రేటర్ వరంగల్ 31వ డివిజన్ పరిధిలోని దీన్‌దయాల్‌నగర్‌లోని జ్యోతిబసునగర్, పూలే నగర్‌లలో గుడిసెలు వేసుకుని జీవనం కొనసాగిస్తూ జీఓ నంబర్లు 58, 59 కింద దరఖాస్తు చేసుకున్న 37మందికి ఇళ్ల పట్టాలను చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు, తహసీల్దార్ కిరణ్‌కుమార్, ఆర్‌ఐలు ప్రసాద్, వెంకట్రావ్ పాల్గొన్నారు.

చీఫ్‌విప్ ఆర్థిక సాయం

హన్మకొండ: దివంగత జర్నలిస్టుల ఫ్యామిలీ వెల్ఫేర్ సొసైటీకి రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ రూ.50 వేల ఆర్థిక సాయం అందించారు. హనుమకొండ బాలసముద్రంలోని తన క్యాంప్ కార్యాలయంలో కమిటీ బాధ్యులకు సోమవారం నగదు అందించారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షురాలు బరుపాటి జాన్సీలక్ష్మి, కార్యదర్శి పోలు దేవిక, కోశాధికారి ఎస్.సరస్వతి, ఉపాధ్యక్షురాలు కె.విజయ, సహాయ కార్యదర్శి సంధ్యారాణి, కార్యవర్గ సభ్యురాలు రజిత పాల్గొన్నారు.

రైతులను ఆగం చేస్తున్న విపక్షాలు



మక్కలను తూకం వేస్తున్న ఎమ్మెల్యే రమేష్

హసన్‌పర్తి: తమ స్వార్థ ప్రయోజనాల కోసం కొన్ని విపక్ష రాజకీయ పార్టీలు రైతులను ఆగం చేస్తున్నాయని, అది సరికాదని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. హసన్‌పర్తి మండలం వంగపహాడ్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మక్కల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలకు ఎకరానికి రూ.10 వేల చొప్పున నష్టపరిహారం ఇస్తామని సీఎం ప్రకటించిన విషయాన్ని గుర్తుచేశారు. పీఏసీఎస్ చైర్మన్ మేర్గు రాజేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పర్వతగిరి జెడ్పీటీసీ సభ్యుడు సింగులాల్, ఏఓ అనురాధ, పీఏసీఎస్ మాజీ చైర్మన్ గండు అశోక్, మాజీ సర్పంచ్ రాజేందర్ యాదవ్, బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు నరెడ్ల శ్రీధర్, బీఆర్‌ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి వెంకటేష్, పీఏసీఎస్ డైరెక్టర్లు ధనుంజయ, దోమ కుమార్, మంద భాస్కర్, రాజయ్య, చింత శ్రీనివాస్, సీఈఓలు స్వామి, రాజిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

కేయూలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల ధర్నా

కేయూ క్యాంపస్: యూనివర్సిటీల్లో కాంట్రాక్ట్ లెక్చరర్లను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో పరిపాలన భవనం వద్ద ప్లకార్డులు పట్టుకుని కాంట్రాక్ట్ లెక్చరర్లు సోమవారం ధర్నా చేశారు. ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో కాంట్రాక్ట్ లెక్చరర్లను రెగ్యులరైజ్ చేసిన విధంగానే యూనివర్సిటీల్లో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. కార్యకమంలో జేఏసీ బాధ్యులు చిర్ర రాజు, సూర్యనారాయణ, శంకరయ్య, బొడిగ సతీష్, వెంకట గోపీనాథ్, సత్యజాల, లింగయ్య, సూర్యం, బ్రహ్మయ్య, ఫిరోజ్‌పాషా, సత్యనారాయణ పాల్గొన్నారు.

కేయూ ఫార్మసీ కళాశాల వద్ద..

కేయూ క్యాంపస్: రాష్ట్రంలోని 12 యూనివర్సిటీల్లోని కాంట్రాక్ట్ లెక్చరర్లను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ కాకతీయ యూనివర్సిటీలోని ఫార్మసీ కళాశాల వద్ద కాకతీయ యూనివర్సిటీ కాంట్రాక్ట్ లెక్చరర్ల అసోసియేషన్ (కుక్లా) నాయకులు సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీధర్‌కుమార్ లోథ్, అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఆర్‌డీ.ప్రసాద్, మధుకర్‌రావు, నాగయ్య, సంగీత్‌కుమార్, శ్రీధర్, సుజాత, భాగ్యలక్ష్మి, చీకటి శ్రీనివాస్, చందులాల్, ఏటీబీటీ ప్రసాద్, ప్రియాంక, చంద్రశేఖర్, కాంట్రాక్ట్ అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ డీజీపీ కృష్ణప్రసాద్‌కు సన్మానం



మామునూరు / కాజీపేట అర్బన్ : రిటైర్డ్ డీజీపీ కృష్ణప్రసాద్ ఇటీవల బీజేపీలో చేరి భూపాలపల్లి పాలక్‌గా నియామకమై నగరానికి వచ్చిన సందర్భంగా కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లాడి తిరుపతిరెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బన్న ప్రభాకర్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కృష్ణప్రసాద్‌ను వారు సన్మానించారు. ఎస్సీ మోర్చా భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు బండారి రవీందర్, అసెంబ్లీ కన్వీనర్ రవీందర్‌రెడ్డి ఉన్నారు.

'కార్పొరేట్ కళాశాలల ఆగడాలు'



సమావేశంలో మాట్లాడుతున్న శరత్

ఖిలా వరంగల్: పదో తరగతి ఫలితాలు రాకముందే ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభించి స్పెషల్ తరగతులు నిర్వహిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేసే కార్పొరేట్ కళాశాలల ఆగడాలను అధికారులు అరికట్టాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి ల్యాదల్ల శరత్ డిమాండ్ చేశారు. ఈమేరకు వరంగల్ శివనగర్‌లోని సీపీఐ తమ్మెర భవనంలో ఏఐఎస్‌ఎఫ్ జిల్లా ముఖ్యకార్యకర్తల సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ కళాశాలలకు ఎంతసేపూ ర్యాంక్‌ల మీద ధ్యాసే కానీ విద్యార్థుల బాగోగులు పట్టించుకునే తీరిక యజమాన్యాలకు లేదని ఆరోపించారు. మోసపూరిత ర్యాంకులతో మోసం చేస్తున్న కార్పొరేట్ ఆగడాలను అడ్డుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ నేతలు శివ, శ్రీరామ్, రాకేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా రేణుకాఎల్లమ్మ బోనాలు



ఎల్లమ్మ ఆలయం వద్ద ఎమ్మెల్యే, కార్పొరేటర్లు

మడికొండ: మడికొండలో గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుకాఎల్లమ్మకు సోమవారం బోనాలు సమర్పించారు. రాత్రి తాటివనంలోని ఎల్లమ్మ ఆలయానికి బోనాలతో మహిళలు తరలివెళ్లారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు. కాగా, మంగళవారం ఉదయం అమ్మవారికి యాటపోతులతో మొక్కలు సమర్పించనున్నట్లు సంఘం పెద్దలు తెలిపారు. కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు బుర్ర రాజన్‌బాబు, డైరెక్టర్లు మాచర్ల సారంగపాణి, బైరి సాంబరాజు, మొడెం పూర్ణచందర్, బొల్లికొండ రవీందర్, సంఘం సభ్యులు తండ శంకర్, రాజ్‌కుమార్, శ్రీధర్, బొల్లికొండ వినోద్, లింగయ్య, 46, 64వ డివిజన్ల కార్పొరేటర్లు మునిగాల సరోజన, ఆవాల రాధికారెడ్డి, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

నేటి నుంచి రాజరాజేశ్వరి దేవాలయంలో ప్రత్యేక పూజలు

హన్మకొండ కల్చరల్: వరంగల్ ఎంజీఎం సమీపంలోని గణేశ సుబ్రహ్మణ్య సహిత రాజరాజేశ్వరిదేవి దేవాలయం 52వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం నుంచి మూడు రోజుల పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు దేవాలయ చైర్మన్ వద్దిరాజు వెంకటేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం 8గంటల నుంచి విఘ్నేశ్వరస్వామికి 52లీటర్ల చెరుకు రసంతో అభిషేకం, అర్చన, హోమం, 10న బుధవారం రాజరాజేశ్వరిదేవి అమ్మవారి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని అభిషేకం, 9రకాల పూలతో లక్ష పుష్పార్చన, 11న గురువారం ఉదయం 52 లీటర్ల పాలతో సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి ప్రత్యేక అభిషేకం జరుగుతుందని వివరించారు.

బీఎస్పీకి మాదిగలు దూరంగా ఉండాలి

కేయూ క్యాంపస్: ఎస్సీ వర్గీకరణ ఉద్యమాన్ని వ్యతిరేకిస్తున్న బీఎస్పీకి మాదిగ కులస్తులు దూరంగా ఉండాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ మాదిగ సూచించారు. కాకతీయ యూనివర్సిటీలో ఎంఎస్‌ఎఫ్ యూనివర్సిటీ ఇన్‌చార్జ్ డాక్టర్ వడ్డెపెల్లి మధు అధ్యక్షతన సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 7న హైదరాబాద్‌లో నిర్వహించిన బీఎస్పీ భరోసా సభలో పాల్గొన్న మాయవతి.. ఎస్సీల వర్గీకరణపై ప్రకటన చేయలేదని విమర్శించారు. సమావేశంలో ఎమ్మెస్పీ జాతీయ నేత వేల్పుల సూరన్న, ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి భిక్షపతి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జన్ను దినేష్‌మాదిగ, ఎంఎస్‌ఎఫ్ జిల్లా నాయకులు గోవింద, సంజయ్, అభిలాష్‌మాదిగ, నవీన్ పాల్గొన్నారు.

డీజిల్‌కాలనీ వద్ద ట్రాఫిక్ జామ్

కాజీపేట రూరల్: కాజీపేట జాతీయ రహదారిలో డీజిల్‌కాలనీ – బాపూజీనగర్ మధ్య రెండు వాహనాలు సోమవారం ఢీకొన్నాయి. దాంతో ట్రాఫిక్‌కు కొద్దిసేపు అంతరాయం ఏర్పడింది.

రాజ్యాంగ పత్రాలను పంపిణీ చేయాలి

వరంగల్ చౌరస్తా: భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్యం విఫలమవుతోందని, ప్రజల్లో అవగాహన లేకపోవడమే అందుకు కారణమని వరంగల్ జిల్లా ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మేకల సుమన్ మహారాజ్ అన్నారు. ఈక్రమంలో ప్రజలకు ఉచితంగా రాజ్యాంగ పత్రాలను ఉచితంగా పంపిణీ చేయాలని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దేశ పౌరులందరికి భారత రాజ్యాంగ గ్రంథాన్ని ఉచితంగా పంపిణీ చేసి అవగాహన కల్పించాలని కోరారు.

గాంధీనగర్ అభివృద్ధి కమిటీ ఎన్నిక

హన్మకొండ: హనుమకొండలోని గాంధీనగర్ అభివృద్ధి కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చెరుకు వెంకటరాజిరెడ్డి, గౌరవ అధ్యక్షుడిగా నక్క లింగయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మూగల కుమార్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ఎం.వీరేందర్, ఆర్.నారాయణ రెడ్డి, డి.కమలాకర్, ప్రధాన కార్యదర్శిగా సట్ల సత్తయ్య, కోశాధికారిగా గోపగాని అశోక్, సంయుక్త కార్యదర్శులుగా సీహెచ్.తిరుపతి రెడ్డి, బీ.కనుకయ్య, ఏ.శ్యాంప్రసాద్, కార్యవర్గ సభ్యులుగా బీ.రమేష్, కే.జనార్దన్ రెడ్డి, కే.యాదగిరి, బీ.శ్రీనివాస్ రెడ్డి, ఎస్.సుభాష్, ఎస్.అశోక్ రెడ్డి, ఏ.సురేందర్, జీ.రామకృష్ణ, ఏ.మల్లారెడ్డి, జీ.రాజిరెడ్డి, జే.దయాకర్, వీ.నరేందర్, ముఖ్య సలహాదారులుగా డీ.వేణుగోపాల్ రావు, ఏవీ.నర్సింహారావు, ఈవీ.శ్రీనివాస్ రావు, పీ.రాజేందర్ కుమార్, ఆడిట్ కమిటీ సభ్యులుగా వీ.ప్రభాకర్, ఎం.రామకృష్ణా రెడ్డి, పీవీ.రమణ, శ్రీనివాస్ రెడ్డి ఎన్నికయ్యారు.

కొనసాగుతున్న అఘోర పాశుపత జపాలు

కాజీపేట: కాజీపేట పట్టణంలోని భ్రమరాంబిక మల్లికార్జునస్వామి ఆలయంలో అఘోర పాశుపత జపాలు సోమవారం నిర్వహించారు. స్వామివారిని రకరకాల పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకుడు ఐనవోలు ప్రవీణ్‌కుమార్ శర్మ మాట్లాడుతూ మహాదేవుడికి సోమవారం విశిష్టమైన దినం కావడంతో భక్తులందరికి ప్రత్యేక దర్శనం కల్పించినట్లు తెలిపారు.

మామిడిపండ్ల రసంతో శ్వేతార్కుడికి అభిషేకం

కాజీపేట: సంకటహర చతుర్థిని పురస్కరించుకుని కాజీపేట శ్వేతార్క మూలగణపతి దేవాలయంలో సోమవారం 108 కిలోల మామిడిపండ్ల రసంతో స్వామి వారికి అభిషేకం నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకుడు అయినవోలు అనంతమల్లయ్య శర్మ ఆధ్వర్యంలో పూజారులు అభిషేకాలు, అర్చనలతో పాటు ప్రత్యేక అలంకరణలు చేశారు. బ్రహ్మశ్రీ రాధాకృష్ణశర్మ, సాయికృష్ణశర్మ, టంటం హరిస్వామిలతో పాటు భారీగా భక్తులు హాజరయ్యారు. అన్నపూర్ణ భవనంలో భక్తులకు అన్నదానం చేశారు.

హనుమాన్ మాలధారులకు భిక్ష

మడికొండ: కాజీపేట మండలం రాంపూర్‌లో ఏబీసీ నాయకులు బొల్లెపల్లి కృష్ణ ఆధ్వర్యంలో హనుమాన్ మాలధారులకు సోమవారం భిక్ష నిర్వహించారు. ముందుగా ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో స్టేషన్ ఘన్‌పూర్ మండల బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు బేతి జయపాల్‌రెడ్డి, ఓబీసీ సెల్ అధ్యక్షుడు చల్ల తిరుపతి, రాంపూర్ గ్రామశాఖ అధ్యక్షుడు ఏర్పుల భిక్షపతి, కాంగ్రెస్ నాయకులు మునిగాల సదానందంగౌడ్, మారగోని భిక్షపతి, మునిగాల ప్రభాకర్, భిక్షపతి, తొట్టి ప్రవీణ్, సంద్రకుమార్, శ్రవణ్‌రెడ్డి పాల్గొన్నారు.

యువ సంఘర్షణ సభకు తరలిన నాయకులు

వరంగల్ చౌరస్తా: హైదరాబాద్ సరూర్‌నగర్‌లో కాంగ్రెస్ నేత ప్రియాంకగాంధీ యువ సంఘర్షణ భారీ బహిరంగ సభకు వరంగల్ తూర్పు నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు సోమవారం తరలివెళ్లారు. వరంగల్ గిర్మాజీపేట కూరగాయల మార్కెట్ బొడ్రాయి నుంచి టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ ఆధ్వర్యంలో పయనమయ్యారు. ఈ సందర్భంగా మీసాల ప్రకాష్ జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కూచన రవీందర్, సందెల లాజర్, జంగం ప్రభాకర్, ఎర్రం కమల్, విశాల్, తదితరులు ఉన్నారు.

లారీ – కారు ఢీ.. ఒకరి పరిస్థితి విషమం

హసన్‌పర్తి: యాదాద్రి – ఆరెపల్లి జాతీయ రహదారి మార్గమధ్యలోని చింతగట్టు క్యాంప్ సర్వీస్ రోడ్డు వద్ద ఆదివారం అర్ధరాత్రి లారీ – కారు ఢీకొనగా, కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు యువకులకు గాయాలయ్యాయి. అందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం లయన్స్ క్లబ్ హసన్‌పర్తి చైర్మన్ గంట బాలకృష్ణ, జోన్ చైర్మన్ పావుశెట్టి కిరణ్, క్లబ్ సభ్యుడు చెన్నూరి శ్రీనివాస్.. వ్యక్తిగత పనుల నిమిత్తం కారులో ఆదివారం మడికొండకు వెళ్లారు. అనంతరం రాత్రి జాతీయ రహదారి మీదుగా హసన్‌పర్తికి తిరుగు ప్రయాణమయ్యారు. మార్గమధ్యలోని చింతగట్టు క్యాంప్ సమీపంలోని సర్వీస్ రోడ్డు వద్ద పార్కింగ్ చేసి ఉన్న లారీని వెనుక వైపు నుంచి కారు ఢీకొంది. దాంతో కారులో ప్రయాణిస్తున్న బాలకృష్ణ, పావుశెట్టి కిరణ్, చెన్నూరి శ్రీనివాస్‌కు బలమైన గాయాలయ్యాయి. వారిలో బాలకృష్ణ తలకు బలమైన గాయాలయ్యాయి. ప్రస్తుతం అతని పరిస్థితిని విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

రామన్నపేట: వరంగల్ జెమిని థియేటర్ ఎదుట ఓ వ్యక్తి అనుమానాస్పదస్థితిలో మృతి చెందిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. మట్టెవాడ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ములుగు జిల్లా వెంకటాపూర్ పాలంపేట గ్రామానికి చెందిన రుషిగుంపుల సుధాకర్ శనివారం వాంతులు కడుపునొప్పితో బాధపడుతుండగా కుటుంబీకులు ములుగు ఆస్పత్రికి తీసుకొచ్చారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ఆదివారం అర్ధరాత్రి ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న క్రమంలో రాత్రి ఎవరి చెప్పకుండా ఆస్పత్రి నుంచి సుధాకర్ బయటికి వెళ్లాడు. ఆచూకీ కోసం వెతుకుతున్న క్రమంలో జెమిని థియేటర్ ఎదురుగా పడిఉండగా ఆస్పత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి మృతిచెందినట్లు నిర్ధారించారు. భార్య రాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మట్టెవాడ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు.

కేవీకేను సందర్శించిన విద్యార్థులు



కేవీకేలో ఎస్‌ఆర్ యూనివర్సిటీ విద్యార్థులు

కరీమాబాద్: మామునూరులోని కృషి విజ్ఞాన కేంద్రాన్ని ఎస్‌ఆర్ యూనివర్సిటీ అనుబంధ వ్యవసాయ విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు సోమవారం సందర్శించారు. వారికి అజొల్లా సాగు, పెరటికోళ్ల పెంపకం, చేపల పెంపకం, గేదెలు, పశువుల పెంపకం, దాణా, వ్యాధుల గురించి కేవీకే శాస్త్రవేత్తలు డాక్టర్ శశాంక్, డాక్టర్ సాయికిరణ్, డాక్టర్ సౌమ్య, డాక్టర్ అరుణజ్యోతి, డాక్టర్ రాజు వివరించారు. వర్మీ కంపోస్టు ఎరువు తయారీ విధానం, వినియోగ పద్ధతుల గురించి తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌ఆర్ డీమ్డ్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రశాంత్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నేరాల అదుపులో విద్యార్థులది కీలకపాత్ర



విద్యార్థులతో కలిసి పోస్టర్లు ఆవిష్కరిస్తున్న షీటీమ్స్ ప్రతినిధులు

హన్మకొండ అర్బన్: నేరాలు, అఘాయిత్యాల అదుపులో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని వరంగల్ షీటీమ్ ఎస్సై కంచి విద్యాసాగర్ అన్నారు. సైబర్ నేరాలు, మహిళలపై అత్యాచారాలు, విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాలపై హంటర్ రోడ్డులోని మాస్టర్‌జీ డిగ్రీ, పీజీ కళాశాలలో సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్‌పై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఆపద సమయంలో 87126 85257, 87126 85270 నంబర్లలో సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి.పోలారం, డైరెక్టర్ అత్యుత్‌రాజ్, షీటీమ్ హెడ్ కానిస్టేబుల్ బిచ్యా నాయక్, కానిస్టేబుల్ వంశీకృష్ణ, లెక్చరర్లు సూర్యనారాయణ, ధనలక్ష్మి పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

మామునూరు: ఖిలా వరంగల్ మండలం మామునూరు టీఎస్‌ఎస్పీ నాలుగో బెటాలియన్‌లోని జెడ్పీహెచ్‌ఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సీహెచ్.దేవేందర్‌రావు ఆధ్వర్యంలో 2002 – 2003 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఒకచోటుకు చేరుకుని నాటి మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. అనంతరం, గురువులకు పూర్వ విద్యార్థులు సత్కరించారు. కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు రాంనర్సయ్య, వెంకటరామయ్య, సూర్యనారాయణ, కుమారస్వామి, రాజేందర్, జలగం చలపతిరావు, రామ్మూర్తి, ఉదయ్ కుమార్, అబ్రహం, పూర్వ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఓసిటీ జంక్షన్‌లో ప్రమాదకరంగా గుంత



గుంతను చూపిస్తున్న వాహనదారుడు

కాశిబుగ్గ: వరంగల్ 19వ డివిజన్ కాశిబుగ్గ ఓసిటీ జంక్షన్‌లో ఓ గుంత ప్రమాదకరంగా ఉంది. దీంతో పలువురు వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. మూలమలుపులో కల్వర్ట్ వద్ద ఉన్న గుంత సరిగా కనబడక పోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.